జాతీయ సదస్సులో నిర్మల్ వైద్యులు

జాతీయ సదస్సుకు హాజరైన వైద్యులు

నిర్మల్ అర్బన్, జనవరి 25: నిర్మల్‌కు చెందిన ప్రముఖ వైద్యులు కలకత్తాలో ఈ నెల 23 నుంచి నిర్వహిస్తున్న జాతీయ సదస్సుకు దామెర రాములు, రవి కుమార్ హాజరయ్యారు. ఈ సదస్సులో జాతీయ, అంతర్జాతీయ వైద్యులు పాల్గొని పలు పరిశోధన పత్రాలు సమర్పించారు. ఈ సదస్సులో కొత్త కొత్త వైద్య విధానాల గురించి, వైద్య రంగంలో జరుగుతున్న మార్పుల గురించి తెలుసుకున్నట్లు వారు తెలిపారు. ఇందులో ఓ సదస్సుకు డాక్టర్ దామెరరాములు అధ్యక్షత వహించినట్లు తెలిపారు. జాతీయ సదస్సులో పాల్గొన్న వైద్యులను పలువురు అభినందించారు.

ప్రభుత్వ కళాశాలలో చేరాలి

ఉట్నూర్, జనవరి 25: ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు చేరాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూ పటేల్ అన్నారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని క్యాంపు కార్యాలయంలో గురుకుల అడ్మిషన్ల పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం
- 2కే రన్ ప్రారంభం

ఎదులాపురం: 2కే రన్ చేస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం, అధికారులు

ఎదులాపురం, జనవరి 25: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ఇందిరాప్రియదర్శిని స్టేడియం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 2కే రన్‌ను ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో బెలూన్‌ను ఆవిష్కరించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌పోర్టర్ జిల్లా ఇన్‌చార్జి అధికారి అల్లె శ్రీనివాస్, ఎంవీఐ రవీందర్, ప్రదీప్‌గౌడ్, అశ్వంత్ కుమార్, ఏఎంవీఐలు విద్యధర్ రెడ్డి, ప్రత్యూష, వినయ్‌కుమార్, హరింద్ర కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలపై అవగాహన

బేల, జనవరి 25: ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని చప్రాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో రహదారి జిబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: ద్విచక్ర వాహన ర్యాలీ తీస్తున్న పోలీసులు, యువకులు

కుభీర్, జనవరి 25: రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా నిబంధనలు పాటించి తమ ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్ఐ రవీందర్ పిలుపు ఇచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం నిర్మల్ జిల్లా కుభీర్‌లో పోలీసులు, యువకులతో కలిసి హెల్మెట్లు ధరించి వందలాది ద్విచక్రవాహనాలతో ర్యాలీ తీశారు. యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ రవీందర్, మణికంఠ యూత్ అధ్యక్షుడు అభిషేక్, ఏఎస్ఐ యశ్వంత్, సిబ్బంది శ్రీకాంత్, దీపక్, నరేశ్, మహేశ్, ఆత్మరాం, యువకులు పాల్గొన్నారు.

28న జాబ్ మేళా

ఎదులాపురం, జనవరి 25 : ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 28వ తేదీన జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి మిల్కా ఒక ప్రకటనలో తెలిపారు. పేటీఎం కంపెనీలో ఫీల్డ్ సెల్స్ ఎగ్జిక్యూటీవ్ 50 ఉద్యోగాల ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి, ఇంటర్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు 18 నుంచి 35 సంవత్సరాలోపు పురుషులు అర్హులని తెలిపారు. అర్హులైన వారు బయోడేటతో పాటు విద్యార్హత పత్రాలు, జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కార్యాలయానికి ఉదయం 10.30 గంటలకు హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు సెల్ నంబర్లు 7013188805, 9494305417ను సంప్రదించాలని సూచించారు.

న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రీడా పోటీలు

ఎదులాపురం, జనవరి 25 : కేసుల ఒత్తిడిలో ఉండే న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రీడాపోటీలు ఎంతో ఉపయోగపడుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు శివరాంప్రసాద్, దుర్గారాణి, ప్రమీల జైన్, హుస్సేన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్ల నిలిపివేత

బేల, జనవరి 25 : ఆదిలాబాద్ జిల్లా బేలలోని ఆశాపురా జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న పత్తి కొనుగోలు ఈ నెల 27 నుంచి నిలిపివేస్తున్నట్లు శనివారం సీసీఐ సెంటర్ ఇన్‌చార్జి ఒక ప్రకటన తెలిపినట్లు మార్కెట్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఆశాపురా జిన్నింగ్ మిల్లులో మిషనరీస్ మరమ్మతులో ఉండడం వల్ల సెంటర్‌లో కొనుగోలు నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. మరల పత్తి కొనుగోలు జరుపబడు తేదీని ప్రకటన ద్వారా తెలియజేస్తామని సూచించారు. ఇందుకు మండల రైతులు సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, జనవరి 25: ఆదిలాబాద్ జిల్లా బోథ్‌కు చెందిన ఇప్ప భోజారెడ్డి, ధన్నూర్(బీ) గ్రామానికి చెందిన కాంతి భోజారెడ్డి అమ్మ ఇంటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం కండిపల్లి గ్రామానికి చెందిన ఆడె పరశురాం, కన్గుట్ట గ్రామానికి చెందిన బీమా బుచ్చన్న నాన్న అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించారు. ఆయన వెంట నాయకులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, బొడ్డు శ్రీనివాస్, డాక్టర్ స్వామి, రూప్‌చంద్, బాబుసింగ్, రవి ఉన్నారు.

రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ

భైంసాటౌన్, జనవరి 25 : నిర్మల్ జిల్లా భైంసా రూరల్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఏఎస్పీ అవినాశ్ కుమార్ తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలించారు. పోలీసు సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ బాధితులకు న్యాయం జరిగేలా పని చేయాలని సూచించారు. గ్రామాల్లో నేరాలు జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు. ఆయన వెంట సీఐ నైలు, ఎస్ఐ మాలిక్ ఉన్నారు.

బాబెరలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బాబెర గ్రామస్తులు

బోథ్, జనవరి 25 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని బాబెర గ్రామంలో శనివారం రాత్రి హైమాస్ట్ లైట్లు ప్రారంభించారు. హైమాస్ లైట్లు ఏర్పాటు చేయించాలని ఇటీవలే గ్రామస్తులు ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మూడు చోట్ల ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేశారు. గ్రామస్తులు పూజలు చేసి లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రవి, పవార్ శ్రీరాం నాయక్, పవార్ రమేశ్, జాదవ్ సంతోష్, రాథోడ్ ఉత్తమ్, మహిళలు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

బోథ్(ఇచ్చోడ(సిరికొండ)), జనవరి 25: ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని చిమ్మన్‌గుడి గ్రామంలో మద్యం, నల్ల బెల్లం పట్టికను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ శివరాం తెలిపిన వివరాల ప్రకారం.. పక్కా సమాచారం మేరకు చిమ్మన్‌గుడిలో దాడి చేసి జాదవ్ శ్రీ వద్ద లిక్కర్, బీర్ సీసాలు, గుడుంబా తయారు చేసే పట్టిక బెల్లం స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ.3,520 ఉంటుందని తెలిపారు.

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

బోథ్, జనవరి 25: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని నిగిని గ్రామానికి చెందిన రాథోడ్ అర్జున్(37) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు... రాథోడ్ అర్జున్ కొన్ని నెలలుగా మద్యానికి బానిసయ్యాడు. భార్య రేణుక కంటి పరీక్షల నిమిత్తం శుక్రవారం నిర్మల్‌కు వెళ్లింది. భార్య లేని సమయంలో ఇంట్లోనే పురుగుల మందు తాగి పడిపోయాడు. రాత్రి సమయంలో చూడగా మృతి చెంది ఉన్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గుడిహత్నూర్, జనవరి 25 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్‌లోని రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన షేక్ హాఫిజ్ (40) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. శుక్రవారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. క్షణికావేశంతో అదే రాత్రి అతని భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. భార్య వెళ్లిపోవడంతో షేక్ హాఫిజ్ మనస్థాపానికి గురై ఇంట్లోని రేకుల షెడ్డుకు పైన ఉన్న ఇనుప రాడుకు రుమాలుతో ఉరివేసుకున్నాడు. ఆయనకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. ఇంటి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

సారంగాపూర్, జనవరి 25: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని నాగాపూర్ సమీపంలో అతిగా మద్యం తాగి ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. కుటుంబ సభ్యుల, పోలీసుల వివరాల ప్రకారం... కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చెల్మల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి(43) బతుకుదెరువు కోసం కొద్ది రోజుల క్రితం మండలానికి వచ్చాడు. ఇక్కడ ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ మద్యానికి బానిసయ్యాడు. శనివారం అతిగా మద్యం తాగి నాగాపూర్ సమీపంలో చనిపోయి ఉన్నాడు. ఘటన స్థలానికి ఎస్ఐ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య స్వరూప, కూతురు ఉన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

నిర్మల్‌అర్బన్: వృద్ధ ఓటర్లను సన్మానిస్తున్న నిర్మల్ కలెక్టర్, అధికారులు

ఎదులాపురం: మాట్లాడుతున్న ఆదిలాబాద్ అదనపు కలెక్టర్ శ్యామలాదేవి

నిర్మల్ అర్బన్, జనవరి 25: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని అర్హులైన వయోజనులందరూ ఓటు హక్కుకు నమోదు చేసుకోవాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ ఆర్డీవో కార్యాలయం నుంచి ధర్మసాగర్ చెరువు వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ట్యాంక్ బండ్ ఎదుట ఓటరుపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రామారావు, తహసీల్దార్ రాజు, సంతోష్, అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో ..

నిర్మల్‌లోని కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటు ప్రాధాన్యతపై విద్యార్థులు నాటిక రూపంలో వివరించారు. ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధ ఓటర్లు, ట్రాన్స్ జెండర్లు, నూతన ఓటర్లను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఓటు విలువ ఎంతో కీలకం..

ఎదులాపురం, జనవరి 25 : ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో కీలకమైనదని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆదిలాబాద్‌లోని ఇందిరాప్రియదర్శిని స్టేడియం నుంచి జిల్లా పరిషత్ సమావేశ మందిరం వరకు చేపట్టిన ఓటరు అవగాహన ర్యాలీని ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని సూచించారు. ప్రభుత్వం 17 ఏళ్లు నిండిన వారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవీయ, డీఎస్వో వెంకటేశ్వర్లు, డీపీఆర్వో తిరుమల, డీఈవో ప్రణీత, ఎన్నికల శిక్షణాధికారి లక్ష్మణ్ , సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గణతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

నిర్మల్ అర్బన్, జనవరి 25: నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించనున్న గణతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను ఎస్పీ జానకీషర్మిల పరిశీలించారు. పోలీసులు చేపట్టే పరేడ్, మాక్ డ్రిల్‌ను పరిశీలించారు. వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుండా ఉండేందుకు ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఎస్పీ వెంట ఏఎస్పీ రాజేశ్ మీనా, పోలీస్ అధికారులు ఉన్నారు.

దోషులకు శిక్షలు పడేలా చూడాలి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 25: ప్రాసిక్యూషన్ అధికారుల సహాయ సహకారాలు తీసుకొని కచ్చితమైన సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి దోషులకు శిక్షలు పడేలా చూడాలని నిర్మల్ ఎస్పీ డాక్టర్ జానకీషర్మిల అధికారులకు సూచించారు. నిర్మల్ పోలీస్ కార్యాలయంలో శనివారం సబ్ డివిజన్‌లోని కోర్టు డ్యూటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులలో తొందరగా ఛార్జ్‌షీట్‌లను కోర్టులో జమచేసి కోర్టులో కేసు విచారణ కొనసాగేలా చూడాలన్నారు. ఒక్క దోషి కూడా తప్పించుకోకుండా సాక్షులను ప్రవేశపెట్టాలన్నారు. సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాశ్‌కుమార్, ఏఎస్పీ రాజేష్‌మీనా, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

భైంసా, జనవరి 25: నిర్మల్ జిల్లా భైంసాలోని గాంధీ గంజ్‌లో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని శనివారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫారూఖ్ హైమద్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గంగచరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాము, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

కుంటాల, జనవరి 25 : నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని విట్టాపూర్ నుంచి ఓలా వరకు ఎఫ్‌డీఆర్ నిధులు రూ.99 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శంకుస్థాపన చేశారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Bhainsa Branch** Dist. Nirmal agreed to accord Loan to Macharla Suresh S/o. Muthanna, Age 42 Yrs, Occ: Business, R/o H.No.3-62, Hampoli (V), Bhainsa (M), Nirmal (Dist) mortgage of the schedule referred plot property. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the agriculture dry land in Sy.No.1లో1, admeasuring (01.00) Acre (0.11) Guntas out of which **133.33 Sq. Yards equal to 1200.00 Sq.feets to 111.48 Sq.Meters** situated at Hampoli-K Village Mandal Bhainsa, and District Nirmal 504103

Bounded as Below: East: 18 Feet wide Road, **West:** Land of Laxman, **North:** Land of Vendor Sainath, **South:** 18 Feet wide Road,

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad, Cell: 9848094409

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

WANTED TEACHERS
We require Teachers to teach 6th to 10th Classes.
Contact:
BRILLIANT MODEL SCHOOLS
Naspur, Dist: Mancherial.
Cell: 94400 55887

WANTED

★అర్జెంట్‌గా మూతపడ్డ సర్ సిల్క్ కంపెనీకి వాచ్‌మెన్లు మరియు సూపర్ వైజర్స్ మరియు ఫ్యాక్టరీ ఇన్‌చార్జ్‌లు కావలెను. సిర్పూర్ పేపర్ మిల్ ప్రక్కన సర్ సిల్క్ కంపెనీ ఖాషుజ్ నగర్ 12 గంటల డ్యూటీ జీతం 8000/- ఉచిత గృహ వసతి కుటుంబంతో ఉండవలెను. సంప్రదించండి: 9440050036, 7569783139, 9000711050.
NT-329004

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

అందరి సహకారంతోనే అభివృద్ధి

నిర్మల్ అర్బన్, జనవరి 25: కౌన్సిల్ సభ్యుల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని నిర్మల్ ఎమెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్లు ఎమెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం మున్సిపల్ సమావేశంలో ప్రవేశపెట్టిన పలు ఎజెండాపై చర్చించారు. ముఖ్యంగా నిర్మల్ పట్టణ మాస్టర్ ప్లాన్ జీవో 220 రద్దు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దానిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కోరుకునే విధంగా మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఆధ్వర్యంలో పదవీ కాలం ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కౌన్సిల్ సభ్యులను సన్మానించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేందర్ మధ్య పట్టణ అభివృద్ధి విషయంలో వాగ్వాదం చోటు చేసుకుంది. చైర్మన్ పాలనలో పట్టణ అభివృద్ధి భ్రష్టు పట్టిందని విమర్శించారు. దీంతో ఇద్దరి మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకోవడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ఎమెల్యే జోక్యం చేసుకోవడంతో గొడవ సర్దుమనిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, అధికారులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిర్మల్ అర్బన్, జనవరి 25: నిర్మల్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, రాజు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. సారంగాపూర్, జనవరి 25: నిర్మల్ జిల్లా సారంగాపూర్‌లోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రారభించారు. అంతకుముందు చించోలి(బీ) గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హాది, డీసీసీబీ డైరెక్టర్ నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంతి పొందుతున్న మెస్రం వంశీయులు

మర్రిచెట్ల వద్ద గుడారాలు ఏర్పాటు చేసుకోని బస చేస్తున్న మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి, జనవరి25: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ మర్రిచెట్ల ప్రాంతంలో కుటుంబ సమేతంగా బస చేస్తున్న మెస్రం వంశీయులు నైవైద్యాలతో కూడిన వెదురు బుట్టల వద్ద దీపాలు వెలిగించి పూజలు చేశారు. గ్రామాల నుంచి కుటుంబ సమేతంగా ఎడ్లబండ్లతో వచ్చిన మెస్రం వంశీయులు ప్రత్యేక గుడారాలు ఏర్పాటు చేసుకున్నారు. మహిళలు, పురుషులు వేర్వేరుగా కుర్చొని పూజలతోపాటు చర్చాగోష్ఠి చేశారు. 28న నాగోబాకు నిర్వహించే మహాపూజలతోపాటు సిరికొండ మండలంలో తయారు చేసిన మట్టికుండలను తీసుకోరావడం, పెద్దల పేరిట నిర్వహించే(కర్మకాండలు)తుమ్ పూజ కార్యక్రమాలు నిర్వహణపై చర్చించారు.

నాగోబా ఆలయ కమిటీ చైర్మన్‌గా మెస్రం ఆనంద్‌రావ్ ప్రమాణం

ప్రమాణ స్వీకారం చేస్తున్న నాగోబా ఆలయ చైర్మన్ ఆనంద్‌రావ్, కమిటీ సభ్యులు

ఇంద్రవెల్లి, జనవరి 25: కేస్లాపూర్ నాగోబా ఆలయ కమిటీ చైర్మన్‌గా మెస్రం ఆనంద్‌రావ్ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ సమక్షంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార మహోత్సవవాన్ని నిర్వహించారు. నూతన నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావ్‌తోపాటు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే, ఆలయ ఈవో రాజమౌళి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, కేస్లాపూర్ మాజీ సర్పంచ్ మెస్రం నాగ్‌నాథ్, ఆలయ పూజారి మెస్రం షేకు, మెస్రం వంశీయులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

నేరడిగొండ: పాఠశాలలో స్టేజ్‌ను ప్రారంభిస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, జనవరి 25 : కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ విద్యార్థులకు సూచించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని కుంటాల బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన స్టేజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారి సమస్యలపై ఆరా తీశారు. ఎలాంటి సమస్యలున్న తనను సంప్రదించాలని చెప్పారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నానక్‌సింగ్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, మాజీ సర్పంచ్‌లు అశోక్, మహేందర్, కరణ్‌సింగ్, జాదవ్ పవన్, నాయకులు రాథోడ్ సురేందర్, బాబులాల్, రాజశేఖర్, పాఠశాల హెచ్ఎం అంబారావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటలతో స్నేహ సంబంధాలు మెరుగు

ఆటలత